భవిష్యత్ ప్రజాపాలన
తెలుగు దినపత్రిక
అనుబంధ సంచిక
శనివారం , ఫిబ్రవరి 28, 2026 పేజీలు : 08

ఎలాంటి క్లిష్ట పరిస్థితినైనా
చిరునవ్వుతో
ఎదుర్కొనగలవారే గొప్పవారు
- స్వామి వివేకానంద



సబర్మతి రివర్ ప్రాజెక్టు దేశానికి ఆదర్శం. కానీ ఇప్పుడు ఆ నదియే అత్యంత దయనీయంగా బయోకెమికల్ ఆక్సిజన్ డిమాండ్‌తో దేశంలోనే రెండో కలుషిత నదిగా గుర్తింపు వచ్చింది. ఇప్పటికీ ఈ ప్రాజెక్టు రెండో దశ నిర్మాణ పనులు సాగుతూనే ఉన్నాయి. 2005లో మొదలైన సబర్మతి నదీ పరీవాహక ప్రాంతం అభివృద్ధి పనులు ఇప్పటికీ జరుగుతూనే ఉన్నాయి. అయితే దేశంలో నదుల పునర్జీవం పేరిట కార్యకలాపాలతో సహజసిద్ధమైన పర్యావరణం, నదిలో జీవవైవిధ్యం నిర్వీర్యం కావడమే తప్ప.. ఏ మాత్రం కూడా కాలుష్య కారకాల నుంచి రక్షణ మాత్రం దొరకడం లేదని పర్యావరణవేత్తలు ఆందోళన చెందుతున్నారు.

వివరాలు 2లో

# నదుల పునర్జీవం.. పర్యావరణ విధ్వంసం




## నిమ్స్‌లో పార్కింగ్ ఫీజుల వసూళ్లు నిలిపివేత

వివరాలు 2లో

## ఢిల్లీ లిక్కర్ కేసులో కవితకు క్లీన్ చీట్ ఇచ్చిన రౌస్ అవెన్యూ కోర్టు


వివరాలు 3లో



భవిష్యత్
ప్రజాపాలన
తెలుగు దినపత్రిక







## ఆపరేషన్ టేబుల్‌పై కార్డియాక్ అరెస్ట్

### - పేషెంట్‌ను సురక్షితంగా కాపాడిన డాక్టర్లు




**హైదరాబాద్ :** బ్రెన్ ట్యూమర్ శస్త్రచికిత్స చేస్తుండగా మధ్యలో పేషెంట్ గుండె ఒక్కసారిగా ఆగిపోవడంతో సంక్లిష్ట పరిస్థితి నెలకొంది. అయితే సుమారు గంట పాటు నిరంతర ప్రయత్నాలతో హార్ట్?బీట్?ను పునరుద్ధరించి, సర్జరీని అస్టర్? ప్రైమ్? ఆసుపత్రి వైద్యులు విజయవంతంగా పూర్తి చేశారు. పేషెంట్?ను సురక్షితంగా కాపాడిన అరుదైన ఘటన హైదారాబాద్? నగరంలో చోటుచేసుకుంది.హైదరాబాద్ కు చెందిన 43 ఏళ్ల కార్పెంటర్ (బరువు 82 కిలోలు), మధుమేహంతో బాధపడుతూ కుడి వైపు బ్రెన్? ట్యూమర్ తొలగింపుకు శస్త్రచికిత్స కోసం ఆసుపత్రిలో చేరాడు. న్యూరో సర్జరీ విభాగాధిపతి డా. పి. రంగనాధం ఆధ్వర్యంలో డాక్టర్ ప్రవీణ్ చంద్ర, డాక్టర్ లంకా కృష్ణ, సీనియర్ అనస్థీషియా నిపుణులు మల్టీడిసిప్లినరీ బృందం కలిసి ఆపరేషన్ చేశారు.ఓపెన్ బ్రెయిన్ సర్జరీ : సర్జరీ ప్రారంభమై సుమారు 60 నిమిషాల తర్వాత, ట్యూమర్ కొంత భాగం తొలగించి మెదడు భాగాన్ని తెరిచిన సమయంలో అకస్మాత్తుగా గుండె స్పందన తీవ్రంగా పడిపోయి కార్డియాక్ అరెస్ట్ అయ్యింది. ఓపెన్ బ్రెయిన్ సర్జరీ జరుగుతున్న సమయంలో సీపీఆర్ నిర్వహించడం వైద్యులకు అత్యంత క్లిష్టమైన ప్రక్రియ. మెదడు లోపలి ఒత్తిడిని నియంత్రించేందుకు తలను ఎత్తి ఉంచిన పరిస్థితిలోనే శస్త్రచికిత్స జరుగుతుండగా, వెంటనే ఆపరేషన్ టేబుల్‌ను సమతల స్థితికి మార్చి అత్యవసర పునరుద్ధరణ చర్యలు చేపట్టారు.ఎలక్ట్రిక్ షాక్‌లు ఇచ్చి గుండె స్పందన : డిఫిబ్రిలేటర్‌తో మూడు సార్లు ఎలక్ట్రిక్ షాక్‌లు ఇచ్చి గుండె స్పందనను తిరిగి ప్రారంభించేందుకు డాక్టర్లు తీవ్రంగా శ్రమించారు. దాదాపు గంట పాటు వైద్య బృందం అహర్నిశలు శ్రమించడంతో చివరకు గుండె స్పందన సాధారణ స్థితికి చేరింది. ఈ సంక్షోభ పరిస్థితి మధ్య శస్త్రచికిత్సను నిలిపివేయకుండా వైద్యులు ధైర్యంగా కొనసాగించారు. తల ఎముక భాగాన్ని బయటకు తీసి, మెదడును రక్షించే 'డ్యూరా' పొరను పక్కకు జరిపిన స్థితిలో మెదడు వాపు ప్రారంభమైంది.
ఆ సమయంలో కనిపించిన మెదడు స్పందనలు రక్తప్రసరణ సక్రమంగా కొనసాగుతున్నట్లు నిర్ధారణ అయ్యింది. అనంతరం మిగిలిన ట్యూమర్‌ను పూర్తిగా తొలగించారు. శస్త్రచికిత్స సమయంలో పరీక్షించిన కార్డియాలజిస్ట్ పేషెంట్?కు ఎలాంటి ప్రధాన గుండె సమస్యలు లేవని తెలిపారు. డాక్టర్? పి. రంగనాధం మాట్లాడుతూ, తన 44 ఏళ్ల వైద్య అనుభవంలో ఇది అత్యంత ఉత్కంఠభరితమైన సంఘటన అని సన్నద్ధత, సమన్వయం, టీమ్?వర్క్? ఇవే రోగిని మృత్యువు నుంచి కాపాడగలిగాయి అని పేర్కొన్నారు.పూర్తిగా స్పృహతో ఆరోగ్యంగా : తరువాతి రోజు ఉదయం రోగిని వెంటిలేటర్ నుంచి తొలగించగా, ఆయన పూర్తిగా స్పృహతో ఆరోగ్యంగా ఉన్నారు. న్యూరోలాజికల్‌గా ఎలాంటి లోపాలు లేకుండా వేగంగా కోలుకున్నారు. కుడివైపు మెదడు శస్త్రచికిత్సల్లో సాధారణంగా ఎదురయ్యే ఎడమవైపు బలహీనత కూడా కనిపించలేదు. మంచి ఆరోగ్యంతో డిశ్చార్జ్ అయిన పేషెంట్? ప్రస్తుతం డాక్టర్ల ఫాలోఅప్‌లో ఉన్నట్లు ఆసుపత్రి వర్గాలు వెల్లడించాయి.

# నదుల పునర్జీవం.. పర్యావరణ విధ్వంసం

సబర్మతి రివర్ ప్రాజెక్టు దేశానికి ఆదర్శం. కానీ ఇప్పుడు ఆ నదియే అత్యంత దయనీయంగా బయోకెమికల్ ఆక్సిజన్ డిమాండ్‌తో దేశంలోనే రెండో కలుషిత నదిగా గుర్తింపు వచ్చింది. ఇప్పటికీ ఈ ప్రాజెక్టు రెండో దశ నిర్మాణ పనులు సాగుతూనే ఉన్నాయి. 2005లో మొదలైన సబర్మతి నదీ పరీవాహక ప్రాంతం అభివృద్ధి పనులు ఇప్పటికీ జరుగుతూనే ఉన్నాయి. అయితే దేశంలో నదుల పునర్జీవం పేరిట కార్యకలాపాలతో సహజసిద్ధమైన పర్యావరణం, నదిలో జీవవైవిధ్యం నిర్వీర్యం కావడమే తప్ప.. ఏ మాత్రం కూడా కాలుష్య కారకాల నుంచి రక్షణ మాత్రం దొరకడం లేదని పర్యావరణవేత్తలు ఆందోళన చెందుతున్నారు. ఇదే తరహాలో కాంగ్రెస్ సర్కారు చేపడుతున్న మూసీ నది పునర్జీవం కూడా పర్యావరణ విధ్వంసానికి వేదికగా నిలుస్తున్నదని పర్యావరణవేత్తలు, సామాజిక వేత్తలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. యథేచ్ఛగా కలుస్తున్న మురుగు నీరు, ఇప్పటికీ అందుబాటులోకి రాని ఎస్‌టీపీలు, నదిలో అడ్డగోలుగా జరుగుతున్న నిర్మాణాలతో నది మనుగడకే ప్రమాదం పొంచి ఉందని ఆందోళన చెందుతున్నారు. కానీ సర్కారు మాత్రం లక్షల కోట్ల రూపాయాలతో సబర్మతి తరహా మరో కాంక్రీట్ నదిగా మార్చేందుకు సిద్ధమవుతున్నదనే ఆరోపణలు వస్తున్నాయి. 20 వేల కోట్ల అంచనా వ్యయంతో చేపట్టిన సబర్మతి రివర్‌ఫ్రంట్ ప్రాజెక్టు పనులు 2005లో పనులు మొదలయ్యాయి. ఈ ప్రాజెక్టు ద్వారా సబర్మతి నది పరీవాహక రీక్రియేషనల్ జోన్‌గా, ఆహ్లాదకరమైన సుందర వనాలు వంటి ఏర్పాటు చేయడానికి తీర్చిదిద్దింది. కానీ ఇంకా రెండో దశ పనులు పూర్తికాలేదు. ఇప్పటికీ నదిలోని ఐదు ప్రాంతాల్లో కాలుష్యం ఉందని 2022లో లోక్‌సభ వేదికగానే కేంద్రం స్పష్టం చేసింది. కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి నివేదికలోనూ గాంధీ నగర్ రేసన్, డోక్లాలోని వౌతా ప్రాంతాల్లో లీటర్ సబర్మతి నీటిలో బయోకెమికల్ ఆక్సిజన్ డిమాండ్ 292 మిల్లీ గ్రాముల పరిమాణంలో ఉందని తేల్చింది. దాదాపు ఐదు ప్రాంతాల్లో పరిమితికి మించిన బీవోడీ విలువ నమోదైందని, డ్రైనేజీ నీరు నదిలో చేరడం.. నదీ పరిసరాల్లో మొదలైన కాంక్రీట్ నిర్మాణాలు కారణాలుగా తేల్చింది. దేశంలోనే రెండో కలుషిత నదిగా సబర్మతి నిలుస్తున్నదని, తొలి స్థానంలో తమిళనాడులోని కువం నది ఉన్నట్లుగా పేర్కొంది.సహజసిద్ధంగా ప్రవహించే నదికి భౌగోళికంగానే మార్పులు చోటు చేసుకుంటాయి. అలాంటి నదిలో పూడిక తీసి, సిమెంట్ బెడ్ వేయడం వలన అక్కడ ఉండే జీవవైవిధ్యంతోపాటు, జలసంపద, పరివాహక ప్రాంతాల్లోనే ఉండే వృక్ష సంపద లేకుండా పోతుందంటున్నారు. ముఖ్యంగా నదిలోకి చేరే శుద్ధీ చేయని మురుగు నీటి పరిమాణం పెరుగుతుందంటున్నారు. వరదల సమయంలోనే నది అడుగున జరిగే భౌగోళిక మార్పులతో... సహజంగానే వరద నియంత్రణ జరుగుతున్నది. కానీ ఒకసారి సిమెంట్ నదిలో పడిందంటే స్వరూపమే మారుతుందంటున్నారు. దీంతో దిగువ నీటి ప్రవాహం పెరిగి... వరద ముంపులు జరిగే అవకాశం



ఉందంటున్నారు. ఇక నదిలోకి చేరుతున్న మురుగునీటిని నియంత్రించకుండా, ఎస్‌టీపీల ద్వారా శుద్ధి చేయకపోవడంతో ఏవిధంగా జలావరణం మెరుగుపడుతుందని ప్రశ్నిస్తున్నారు. పోలికలెన్నో..దేశంలో ఇప్పటివరకు నదుల అభివృద్ధి విషయంలో ఎన్నో ఉదాహరణలున్నాయి. వీటి ద్వారా నది జలావరణమే దెబ్బతినడంతోపాటు, మనుగడ ప్రశ్నార్థకంగా మారింది. ఢిల్లీలోని యమునా నదీ, గుజరాత్‌లోని సబర్మతితోపాటు, గంగానదీ వరకు అభివృద్ధి పనులతో మూసీ నదికి పోలికలున్నాయి. వీటిలో ఏ ఒక్క నది జీవవైవిధ్యం మెరుగుపడినట్లుగా నిర్ధారణ కాలేదు. కానీ రేవంత్ సర్కార్ మాత్రం వేలకోట్లు ఖర్చు చేయనున్న రియల్ ఎస్టేట్ అభివృద్ధి ఏవిధంగా మూసీ నదికి పునర్జీవం పోస్తుందని ప్రశ్నిస్తున్నారు. ముఖ్యంగా నదిలోకి చేరుతున్న వ్యర్థాలను నిలిపివేయకుండా చేస్తున్న ప్రయోగాలన్నీ నిష్ప్రయోజనమేనని మండిపడుతున్నారు.మూసీకి పొంచి ఉన్న ముప్పు నగరంలో 55 కిలోమీటర్ల మేర ప్రవహించే మూసీ నదికి ఇరువైపులా రీక్రియేషన్ జోన్లు, అంతర్జాతీయ స్థాయి ఆఫీసు స్పేస్‌లతో కూడిన హైరైజ్ ప్రాజెక్టుల కోసం భూములు సేకరించేందుకు కాంగ్రెస్ సర్కారు కసరత్తు మొదలుపెట్టింది. నదిలోని రివర్ బెడ్, ఎఫ్టీఎల్, ఇరువైపులా 50 మీటర్ల బఫర్‌జోన్ పరిధిలో వేలాది నిర్మాణాలను కూడా నేలమట్టం చేయనున్నది. సబర్మతి తీరంలోని జరిగిన విధ్వంసానికి కారణమైన కాంక్రీట్ నిర్మాణాల తరహాలోనే మూసీ పరిధిలోనూ హైరైజ్ నిర్మాణాలు, టూరిజం, ఐటీ పార్క్‌లను సర్కారు డిజైన్ చేయడంతో పర్యావరణవేత్తలు హెచ్చరిస్తున్నారు. ఇప్పటికే యథేచ్ఛగా కలుస్తున్న మానవ, మురుగు వ్యర్థాలతో మూసీ పరివాహక ప్రాంతం నివాస యోగ్యం కాదనే, భూగర్భజలాలు కలుషితమైనట్లుగా పలు అధ్యయనాలు చెబుతుంటే.. సబర్మతి తరహా అభివృద్ధి జీవనదికి ప్రమాదం పొంచి ఉందంటున్నారు.

# నిమ్స్‌లో పార్కింగ్ ఫీజుల వసూళ్లు నిలిపివేత.

ఖైరతాబాద్, ఫిబ్రవరి 26 : నిమ్స్‌లో పార్కింగ్ ఫీజుల వసూళ్లను గురువారం నిలిపివేసినట్లు తెలిసింది. ఆస్పత్రిలో పార్కింగ్ ఫీజు దోపిడిపై సికింద్రాబాద్ గాంధీనగర్‌కు చెందిన తిమ్మన నవీన్ రాజు హైకోర్టులో పిటీషన్ (డబ్ల్యూ.పి.నం. 5296 ఆఫ్ 2026) దాఖలు వేశారు. దీంతో ఈ నెల 19న తక్షణమే ఈ వ్యవహారంపై రెండువా రాల్లో విచారణ జరిపి వివరణ ఇవ్వాలని, అంత వరకు పార్కింగ్ ఫీజు వసూలు నిలిపివేయాలంటూ హైకోర్టు మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ అర్బన్ డెవలప్‌మెంట్ ప్రిన్సిపల్ సెక్రటరీ, జీహెచ్ఎంసీ కమిషనర్, ఈవీడీఎం డైరెక్టరేట్, నిమ్స్ డైరెక్టర్లకు నోటీసులు జారీ చేసింది.అయి తే ఈ నోటీసును యాజమాన్యం లైట్ తీసుకోవడంతో పార్కింగ్ కాం ట్రాక్టర్ కోర్టు ధిక్కరణకు పాల్పడుతూ యథేచ్ఛగా ఫీజుల వసూళ్లను కొనసాగించింది. ఈ నేపథ్యంలో బాధితుడు నెల 25న మరో సారి నిమ్స్ దవాఖానకు వెళ్లి పార్కింగ్ అక్రమ పార్కింగ్ ఫీజుల వసూళ్లపై ఆస్పత్రి ఆవరణలో ఎమ్మార్పీఎస్ నేతలతో కలిసి నిరసన, ధర్నా చేప ట్టారు. ఈ విషయం బయటకు రావడంతో నోటీసులు అందుకున్న అధికారులు హుటా హుటిన నిమ్స్ డైరెక్టర్‌ను పిలిపించుకొని దీనిపై మాట్లాడినట్లు తెలిసింది. దీంతో పార్కింగ్ ఫీజులు వసూళ్లను నిలిపి వేస్తున్నట్లు ప్రకటించడంతో పాటు నిమ్స్‌లో ఉచిత పార్కింగ్ అంటూ ఆస్పత్రికి వచ్చే వాహనదారులకు చెప్పడం విశేషం.మళ్లీ పెయిడ్ పార్కింగేనా...?నిమ్స్‌కు వచ్చే పేద, మధ్యతరగతి రోగులు, వారి




సహాయకులకు మరో సారి పెయిడ్ పార్కింగ్ భారం మోపే అవకాశాలు ఉన్నట్లు సమా చారం. నిమ్స్‌లో కాంట్రాక్ట్ దక్కించుకున్న తర్వాత ఇప్పటి వరకు పార్కింగ్ ద్వారా ఎంత వరకు వసూలు చేశారు.....అవి ఎవరికి ఖాతా లోకి వెళ్లాయి.. అనేదానిపై పలువురు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. 2018 ఫిబ్రవరి 20న ప్రభుత్వం జారీ చేసిన జీవో 63 ప్రకారం ఆస్పత్రుల్లో పెయిడ్ పార్కింగ్ నిషిద్ధమైనా నిమ్స్‌లో మాత్రం యథేచ్ఛగా కొనసాగుతూ వచ్చింది. కొం దరి లాభం కోసం ఈ జీవోను ఉల్లంఘించారంటూ పలువురు ఆరోపిస్తున్నారు. ఇదిలా ఉండగా పేదల ఆస్పత్రి అ యిన నిమ్స్‌లో మళ్లీ పెయిడ్ పార్కింగ్ ఏర్పా ట్లు జరుగుతున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి.

భవిష్యత్ ప్రజాపాలన
తెలుగు దినపత్రిక
హైదరాబాద్

# ఢిల్లీ లిక్కర్ కేసులో కవితకు క్లీన్ చీట్ ఇచ్చిన రౌస్ అవెన్యూ కోర్టు

**హైదరాబాద్, ఫిబ్రవరి 27:** తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవితకు భారీ ఊరట .ఢిల్లీ లిక్కర్ కేసులో కవితకు క్లీన్ చీట్ ఇచ్చిన రౌస్ అవెన్యూ కోర్టు .కవితపై సిబిఐ నమోదు చేసిన అభియోగాలన్నిటిని కొట్టివేసిన కోర్టు .ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసిన సిబిఐ ప్రత్యేక కోర్టు జడ్జి జితేందర్ సింగ్ .కవితతో పాటు ఈ కేసులో ఉన్న 23 మంది నిందితులు తప్పు చేశారని సాక్షాదారాలు లేవని స్పష్టం చేసిన కోర్టు ఢిల్లీ మద్యం పాలసీ కేసులో కేంద్ర దర్యాప్తు సంస్థ కె. కవిత, ఆమె ఆడిటర్ బుచ్చి బాబుతో సహా ఇతర నిందితులపై నమోదు చేసిన కేసులను రౌస్ అవెన్యూ కోర్టు కొట్టివేసింది. ఆప్ నాయకులు మనీష్ సిసోడియా, అరవింద్ కేజ్రీవాల్, ఇతర నిందితులపై సీబీఐ దాఖలు చేసిన కేసును కూడా కోర్టు కొట్టివేసింది. ఇరువైపుల నుండి వివరణాత్మక వాదనలు విన్న తర్వాత ప్రత్యేక కోర్టు న్యాయమూర్తి తీర్పు వెలువరించారు. తన ఉత్తర్వులో, కేసు నమోదు మరియు దర్యాప్తు విధానాన్ని తీవ్రంగా విమర్శిస్తూ, కోర్టు సీబీఐపై తీవ్ర విమర్శలు చేసింది. ప్రక్రియలో తీవ్రమైన లోపాలను గమనించిన కోర్టు, కేసు నమోదు మరియు దర్యాప్తు నిర్వహణ రెండింటిలోనూ ఏజెన్సీ విధానాన్ని తప్పుపట్టింది, చివరికి నిందితులందరిపై అభియోగాలను కొట్టివేసింది



# కమ్మేస్తున్న కాలుష్యం






**హైదరాబాద్, ఫిబ్రవరి 27:** కాలుష్య నమోదుకు కారణమవుతున్న ఆ బస్సుల వివరాలను ఆర్టీసీ అధికారులకు పంపినట్టు ఓ రవాణా శాఖ అధికారి తెలిపారు. ఆటోలకు జరిమానాలు విధించినట్టు వివరించారు. చాలా బస్సులు రోడ్ల మధ్యలోనే ఆగిపోతున్నాయి. తర్వాత కార్లు, క్యాబ్‌లు ఉన్నాయని పేర్కొన్నారు. అయితే నగరంలో 2800-3000 బస్సుల వరకు రోడ్డెక్కుతున్నాయి. ఇందులో ఆర్డీనరీ, మెట్రో, ఎక్స్‌ప్రెస్, డీలక్స్, లగ్జరీ బస్సులున్నాయి. బస్సుల్లో సగానికి పైగా పాడైన, కాలపరిమితి దాటిన బస్సులే ఉన్నాయి. ఇంజన్‌లో సమస్యలు, ఇంజన్ ఆయిల్, ఎయిర్ ఫిల్టర్లు సమయానికి మార్చకపోతే ఇబ్బందులు తలెత్తుతాయని నిపుణులు చెబుతున్నారు.మరోవైపు మహానగరంలో ఆటోలు 1.40లక్షల వరకు ఉన్నాయి. వీటిలో అత్యధిక ఆటోలు కాలుష్యానికి కారణమవుతున్నాయి. ముఖ్యంగా ప్రయాణికుల రద్దీ ప్రాంతాల్లో బస్సులు, ఆటోలు ఎక్కువ సమయం వేచి ఉండాల్సిన పరిస్థితి ఉంది. దీంతో ఆ ప్రాంతాల్లో కాలుష్య తీవ్రత మరింత అధికంగా ఉంటుందని పర్యావరణవేత్తలు చెబుతున్నారు. ముఖ్యంగా సికింద్రాబాద్, కోఠి, అఫ్జల్‌గంజ్, మెహిదీపట్నం, కొండాపూర్, సనత్‌నగర్ తదితర ప్రాంతాలు బస్సులు, ఆటోలతో రద్దీని తలపిస్తాయి. ఈ ప్రాంతాల్లో ఆర్టీఏ అధికారులు తనిఖీలు నిర్వహించి కాలం చెల్లిన పలు బస్సులు, ఆటోలను గుర్తించారు.నగరంలో 88 లక్షలకు పైగా వాహనాలు ఉన్నాయి. ఇందులో 80 శాతం వాహనాలకు పీయూసీ లేనట్టు అధికారులు తెలిపారు. మరోవైపు ప్రతీ నెలకు 27వేల కొత్త వాహనాలు రోడ్డెక్కుతున్నాయి. సాధారణ ప్రాంతాలతో పోల్చితే ఒక్కో సిగ్నల్ వద్ద 25 శాతానికి పైగా అధిక కాలుష్యం వెలువడుతుందని పర్యావేరణవేత్తలు చెబుతున్నారు. ఇలా నగరంలో ప్రతీ రోజు 1500 టన్నుల పొగ పోగవుతున్నట్టు గతంలో సర్వేలు సైతం వెల్లడించాయి. కార్బన్ డయాక్సైడ్, నీటి ఆవిరి, హైడ్రో కార్బన్, నైట్రోజన్ ఆక్సైడ్, సీసం, కార్బన్ పొడులు గాలిలో కలుస్తున్నాయి. వీటిని పీల్చుకోవడంతో శ్వాసకోశ వ్యాధులు, క్యాన్సర్ బారినపడాల్సిందేనని నిపుణులు హెచ్చరిస్తున్నారు. గ్రేటర్‌లో సుమారు మూడు వేలకుపైగా ట్రాఫిక్ జంక్షన్లు ఉన్నాయి.ఇందులో సుమారు 1400 జంక్షన్లలో 30 సెకండ్లకు మించి సిగ్నల్స్ పడుతున్నాయి. కొన్ని సార్లు 2 నిమిషాలు, 30-180 సెకండ్లు కూడా పడుతున్నాయి. ఒక్కో సిగ్నల్ వద్ద వందల్లో వాహనాలు నిలుస్తున్నాయి. ఒక వాహనం 40 పీపీఎం కార్బన్ డయాక్సైడ్ చొప్పున కాలుష్యాన్ని విడుదల చేస్తున్నాయి. ఇలా ఒక్కో సిగ్నల్ వద్ద ఆగేవారు 8వేల పీపీఎం కార్బన్ డయాక్సైడ్‌తో పాటు ఇతర కాలుష్యాన్ని పీల్చుకునే ప్రమాదం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

# చికిత్స పొందుతున్న బాలికను పరామర్శించిన ఎమ్మెల్యే






**దేవరకొండ భవిష్యత్ ప్రజాపాలన ప్రతినిధి ఫిబ్రవరి28**

హైదరాబాద్లోని మెడివిజన్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న మండల సర్పంచ్ ఫోరమ్ అధ్యక్షుడు మైనంపల్లి సర్పంచ్ రాంసింగ్ నాయక్ కుమార్తె గీతికను దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్ పరామర్శించారు. ఆడుకుంటుండగా ప్రమాదవశాత్తు కంట్లో కత్తెర గుచ్చుకోవడంతో గీతికకు ఆపరేషన్ జరిగింది. బాలిక ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్న ఎమ్మెల్యే మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లకు సూచించారు

భవిష్యత్ ప్రజాపాలన
తెలుగు దినపత్రిక



## మేడ్చల్ మల్కాజ్ గిరి



# మాజీ మావోయిస్ట్‌లతో రేవంత్ రెడ్డి భేటీ..

## తెలంగాణ ప్రభుత్వ పాలన బాగుందని ప్రశంసలు



**హైదరాబాద్, ఫిబ్రవరి 27:** ప్రజా సమస్యలపై చర్చించారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రభుత్వ సరెండర్ పాలన బాగుందని దేవ్‌జీ ప్రశంసించారు. జైళ్లలోని మావో యిస్టులను కలిసి లొంగుబాట్లపై మాట్లాడుతామని పేర్కొన్నారు. ఆధునిక ప్రపంచంలో తుపాకీ సిద్ధాంతం నడవదని ప్రజలకు వివరిస్తామని దేవ్‌జీ వెల్లడించారు. మావోయిస్టుల లొంగుబాట్లపై అసెంబ్లీలో ప్రకటన చేస్తానని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు.మార్చి 31వ తేదీ నాటికి దేశవ్యా ప్తంగా మావోయిస్టులను లేకుండా చేస్తామని కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా ప్రకటించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలోనే కేంద్ర ప్రభు త్వం ఆపరేషన్ కగార్ చేపట్టి.. అడవుల్లోని మావోయిస్ట్‌లను ఏరివేసే ప్రక్రియ కొనసాగుతోంది. ఈ క్రమంలోనే మావోయిస్ట్ ప్రభావిత రాష్ట్రాలు కూడా నక్సల్స్‌ను లొంగిపోవాలని సూచిస్తున్నాయి. ఇందులో భాగంగానే ఇటీవల చాలా మంది మావోయిస్ట్‌లు.. తెలంగాణ ప్రభుత్వం ముందు లొంగిపోయారు. ఇందులో మావోయిస్ట్ పార్టీ మాజీ అగ్రనేత తిప్పిరి తిరుపతి అలియాస్ దేవ్‌జీ , నూనె నరసింహారెడ్డి, మల్లా రాజిరెడ్డి, సుజాతక్క, దామోదర్, చంద్రన్నలు ఉన్నారు.ఈ నేపథ్యంలోనే ఇటీవల తెలంగాణ డీజీపీ శివధర్ రెడ్డి ముందు లొంగిపోయిన మావోయిస్టులతో తాజాగా సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమావేశం నిర్వహించారు. దాదాపు గంటన్నరకు పైగా సుదీర్ఘంగా వారితో చర్చించిన సీఎం రేవంత్ రెడ్డి.. కీలక అంశాలు చర్చించారు. రాజకీయ ఎజెండాపైన వివిధ రకాలుగా మాజీ మావోయిస్ట్‌లు చర్చలు జరిపారు. ఈ సమావేశంలో ప్రభుత్వ సలహాదారులు కే కేశవరావు, వేం నరేందర్ రెడ్డి.. తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, డీజీపీ శివధర్ రెడ్డి, ఇంటెలిజెన్స్ ఏడీజీ విజయ్ కుమార్, స్పెషల్ బ్రాంచ్ ఐజీ సుమతి హాజరయ్యారు. ఇక ఈ సమావేశం ప్రారంభం కావడానికి ముందు మీడియాతో మాట్లాడిన దేవ్‌జీ.. సీఎం రేవంత్ రెడ్డి, డీజీపీ శివధర్ రెడ్డి, ఐజీ సుమతిలకు థ్యాంక్స్ చెప్పారు. తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న సరెండర్ పాలన బాగుందని ప్రశంసలు గుప్పించారు. అయితే లొంగిపోయిన మావోయిస్టులకు ఇచ్చే రివార్డ్ పాలసీని రూ.కోటికి పెంచాలని కోరినట్లు తెలిపారు. అంతేకాకుండా 5 ఎకరాల స్థలం కూడా ఇవ్వాలని కోరినట్లు చెప్పారు. కానీ 5 ఎకరాలు ఇవ్వడం సాధ్యం కాదని ప్రభుత్వం చెప్పినట్లు పేర్కొన్నారు.అదే సమయంలో లొంగిపోయిన వారికి.. ఇల్లు, ఉద్యోగం, జీవనభృతిపై సీఎం రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారని దేవ్‌జీ తెలిపారు.. ఆ తర్వాత లొంగుబాట్లపై అందరం కలిసి తెలంగాణ ప్రజలకు బహిరంగ లేఖ రాస్తామని వెల్లడించారు. ప్రస్తుత పరిస్థితుల్లో తుపాకీ సిద్ధాంతం సరైన దారి కాదని ప్రజలకు వివరిస్తామని చెప్పారు.మాజీ మావోయిస్ట్ నేతలతో సమావేశం అయిన తర్వాత మీడియాతో మాట్లాడిన సీఎం రేవంత్ రెడ్డి.. నక్సల్స్ జనజీవన స్రవంతిలోకి వచ్చిన తర్వాత చట్ట పరిధిలో వారు ఏ పనైనా చేసుకోవచ్చని వెల్లడించారు. కానీ రూల్స్ ఉల్లంఘిస్తే మాత్రం.. చట్టం తన పని తాను చేసుకుపోతుందని స్వీట్ వార్నింగ్ ఇచ్చారు. నక్సల్స్ లొంగుబాట్లపై అసెంబ్లీలో ప్రకటన చేయనున్నట్లు తెలిపారు.

## తెలంగాణలో 100 రోజుల ప్రత్యేక కార్యాచరణ.. మార్చి 2 నుంచి జూన్ 9 వరకు.. అన్ని శాఖలకు ఆదేశాలు



**హైదరాబాద్, ఫిబ్రవరి 27:** ప్రజలకు ఇచ్చిన హామీలు, పరిపాలనలో వేగం పెంచేందుకు రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం.. తెలంగాణలో కీలక చర్యలు చేపట్టింది. పాలనను పరుగులు పెట్టించడంతోపాటు.. ఎన్నికల వేళ ప్రజలకు ఇచ్చిన హామీలను నిర్ణీత గడువులో నెరవేర్చేందుకు రెడీ అయింది. దీనిలో భాగంగా మార్చి 2వ తేదీ నుంచి జూన్ 9వ తేదీ వరకు 100 రోజుల ప్రత్యేక కార్యాచరణను తాజాగా ప్రకటించింది. ఈ వంద రోజుల్లో రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ శాఖలు సమన్వయంతో పనిచేస్తూ.. గ్రామ స్థాయిలో మార్పులు తీసుకురావడమే ముఖ్య ఉద్దేశ్యంగా చర్యలు చేపట్టనున్నారు.2023 అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ విడుదల చేసిన మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలతోపాటు.. సంక్షేమ పథకాల అమలుకు సంబంధించి ఈ 100 రోజుల్లో అధిక ప్రాధాన్యతను.. అన్ని శాఖలు ఇవ్వనున్నాయి. అదే సమయంలో ప్రభుత్వ కార్యాలయాల్లో ఆలస్యాన్ని తగ్గించి.. సేవల్లో పారదర్శకతను పెంచనున్నారు. పెండింగ్ ఫైళ్లను పరుగులు పెట్టించి సామాన్యులకు సేవలను మరింత చేరువ చేయనున్నారు. విద్యా, వైద్యం, వ్యవసాయం సహా మౌలిక సదుపాయాల కల్పనపై సంబంధిత శాఖలకు ప్రభుత్వం ప్రత్యేకంగా టార్గెట్లను పెట్టింది. ఈ కార్యక్రమాన్ని సక్సెస్ చేసేందుకు క్షేత్రస్థాయి సిబ్బంది నుంచి ఉన్నతాధికారుల వరకు అంతా యుద్ధప్రాతిపదికన ప్రణాళికలు రెడీ చేస్తున్నారు.ప్రభుత్వం చేస్తున్న పనితీరును బలంగా ప్రజల్లోకి తీసుకెళ్లడం, కాంగ్రెస్ పాలనలోని లోపాలను సరిదిద్దేందుకు ఈ 100 రోజుల సమయాన్ని రేవంత్ సర్కార్ ఒక డెడ్ లైన్‌గా భావిస్తోంది. జూన్ 9వ తేదీ నాటికి రాష్ట్రంలోని ప్రతీ శాఖలోనూ స్పష్టంగా మార్పు కనిపించాలని ఆదేశాలు జారీ చేశారు. దీనికి సంబంధించి సీఎం కూడా ఉన్నతాధికారులకు ఇటీవలె ఆదేశాలు ఇచ్చారు. కేవలం పథకాల పంపిణీకి మాత్రమే పరిమితం కాకుండా.. ప్రభుత్వ శాఖల పనితీరులో కూడా సమూలంగా శాశ్వతంగా మార్పులు తేవాలని ప్రభుత్వం యోచిస్తోంది. ప్రజలకు ఆన్‌లైన్‌లో ప్రభుత్వ సేవలు తొందరగా చేరేలా చూడడం, ఫిర్యాదుల పరిష్కారాలను మరింత వేగవంతం చేయడం, ఎప్పటికప్పుడు సమీక్షలు నిర్వహించి పనుల అప్‌డేట్‌ను చెక్ చేయడంవంటివి ఈ వంద రోజుల కార్యక్రమంలో భాగంగా అన్ని శాఖల్లో అమలు చేయనున్నారు.రాష్ట్రంలోని సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల అమలుపై సీఎం ఆదేశాలతో 100 రోజుల కార్యక్రమాన్ని చేపడుతున్నట్టు సీఎస్ కె రామకృష్ణా రావు తెలిపారు. సీఎం, మంత్రులు, ప్రజా ప్రతినిధులు పాల్గొనే ఈ 100 రోజుల కార్యక్రమంలో శాఖల వారీగా అనేక కార్యక్రమాలు చేపట్టాలని ఆదేశించారు. గురువారం సచివాలయంలో ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు, ముఖ్య కార్యదర్శులు, కార్యదర్శులతో సీఎస్ ప్రత్యేక సమావేశం నిర్వహించారు. మార్చి 1వ తేదీ జిల్లా కలెక్టర్ల సమావేశం నిర్వహించనున్నట్లు తెలిపారు.

# ప్రజల సొమ్ము ప్రైవేట్ ఏజెన్సీల ఖాతాల్లోకి


**హైదరాబాద్, ఫిబ్రవరి 27:** గ్రేటర్ రోడ్లపై మెట్రో పరుగులు పెడుతున్నది కానీ.. ప్రకటనల పన్నులు ప్రభుత్వ ఖజానాకు రావాల్సిన ఆదాయం మాత్రం ప్రైవేట్ ఏజెన్సీలకే పరిమితమైంది. హైదరాబాద్ మెట్రో రైలు ప్రాజెక్టును నిర్వహిస్తున్న ఎల్ అండ్ టీ సంస్థ పర్యవేక్షణలో ఉన్న బడా యాడ్ ఏజెన్సీల నుంచి బల్దియాకు చెల్లించాల్సిన దాదాపు రూ.100 కోట్ల బకాయిల వ్యవహారం ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది. అడ్వరట?టైజ్ మెంట్ ఫీజు పన్నులు బకాయిపడిన.... వాటిని వసూలు చేయడంలో జీహెచ్ఎంసీ అధికారులు మీనమేషాలు లెకించడం వెనుక పెద్ద మతలబు ఉందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. వాస్తవంగా మెట్రో పిల్లర్లు, స్టేషన్ల వద్ద ప్రదర్శించే ప్రకటనల ద్వారా ఎల్ అండ్ టీ సంస్థ ద్వారా ప్రకటనల రూపంలో యాడ్ ఏజెన్సీ ద్వారా కోట్లాది రూపాయల ఆదాయాన్ని గడిస్తున్నది. . నిబంధనల ప్రకారం ఇందులో జీహెచ్ఎంసీ వాటా (అడ్వర్టయిజ్‌మెంట్ ఫీజు/ పన్నులు ) చెల్లించాలి.అయితే, 2018 మార్చి నుంచి ఇప్పటి వరకు ఒక రూపాయి కూడా బల్దియా ఖజానాకు చేరలేదు. అధికారులు నోటీసులు ఇస్తున్నామని చెబుతున్నా, అవి కేవలం కాగితపు పులులకే పరిమితమవుతున్నాయే తప్ప అటు సంబంధిత యాడ్ ఏజెన్సీ నుంచి క్షేత్రస్థాయిలో రికవరీ జరగడం పోవడం తీవ్ర విమర్శలు వెలువెత్తుతున్నాయి. ప్రజాధనానికి గండి పడుతున్నా ఉన్నతాధికారులు మౌనం వహించడం వెనుక రాజకీయ ఒత్తిళ్లు ఉన్నాయా? లేక ఏజెన్సీ ప్రతినిధులతో కుమ్మకయ్యారా? అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. బకాయిలు రికవరీ చేయకుండా రెన్యువల్ చేస్తే బల్దియాకు కోలుకోలేని దెబ్బ తగిలే అవకాశమున్నది. ఈ మెట్రో బకాయిల గుట్టు ఎప్పుడు తేలుతుందో.. ప్రజల సొమ్ము ఎప్పుడు ఖజానాకు చేరుతుందో మిలియన్ డాలర్ల ప్రశ్నగా మారింది.ప్రభుత్వ నిర్ణయంపై ఆసక్తివచ్చే ఏప్రిల్ నెల ఆధీనంలోకి తీసుకోనున్నది. ఒకవేళ ప్రభుత్వం మెట్రోను టేకోవర్ చేస్తే, మారింది. నిర్వహణ ఖర్చులు, నష్టాలు వస్తున్నాయనే సాకుతో బకాయిల చెల్లింపును వాయిదా వేస్తూ, లోపాయికారి ఒప్పందాలతో సంబంధిత ఏజెన్సీలు వెళ్లేందుకు సెచ్ వేస్తున్నారా? అన్న వాదనలు వినిపిస్తున్నాయి. ప్రభుత్వం బాధ్యతలు స్వీకరించే లోపే ఈ 100కోట్ల రూపాయలను వసూలు చేస్తున్నదా? లేదా? అనే చర్చ జరుగుతున్నది. బకాయిలు క్లియర్ చసంబంధిత కాంట్రాక్ట్ పొడిగిస్తారా? లేదా? రికవరీ చేసి కొత్త ఏజెన్సీకి మళ్లీ టెండర్లు పిలుస్తారా? అన్నది వేచి చూడాలి.

భవిష్యత్ ప్రజాపాలన
తెలుగు దినపత్రిక
నాగర్‌కర్నూల్



# ఎస్బిఐ బ్యాంకులో బంగారాన్ని బద్రపరిచేందుకు వెళ్లిన మహిళా బ్యాంకులో మంచిళ్ళు తాగే క్రమంలో బ్యాగు కనిపించకుండాపోయింది

## భద్రాద్రి రాములోరి పట్టు వస్త్రాలు మాయం.. సీసీటీవీకి కూడా చిక్కని ఇంటి దొంగలు




శ్రీరామనవమికి ముందు భద్రాద్రిలో అపచారం చోటు చేసుకుంది. ఆలయంలో స్వామి వారికి సమర్పించిన పట్టు వస్త్రాలు మాయం కావడం ఇప్పుడు తీవ్ర చర్చనీయాంశంగా మారింది. అయితే ఆలయంలో ఉన్న సీసీటీవీ కెమెరాలకు కూడా చిక్కకుండా దొంగలు వాటిని ఎత్తుకెళ్లిపోవడం గమనార్హం. అయితే ఇది ఇంటి దొంగల పనే అని గుర్తించిన ఆలయ అధికారులు.. ఈ ఘటనపై విచారణకు ఆదేశించారు. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.త్వరలోనే భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయంలో శ్రీరామనవమి ఉత్సవాలు జరగనున్నాయి. ఈ ఉత్సవాల కోసం ఇప్పటికే భద్రాద్రి ఆలయ అధికారులు చర్యలు చేపట్టారు. అయితే ఇదే సమయంలో భద్రాద్రి రామయ్య వద్ద జరిగిన సంఘటన ఇప్పుడు తీవ్ర చర్చనీయాంశంగా మారింది. భద్రాద్రి రామాలయంలో ఇప్పుడు ఇంటి దొంగలు చేతివాటం ప్రదర్శించారు. స్వామి వారికి భక్తులు సమర్పించిన పట్టు వస్త్రాలు మాయం కావడం తీవ్ర కలకలం రేపుతోంది. ఇంటి దొంగలను ఈశ్వరుడైనా పట్టుకోలేడు అన్నట్లు.. ఇప్పుడు స్వామికి పెట్టిన పట్టు వస్త్రాలు చోరీకి గురి కావడం అందర్నీ ఆశ్చర్యానికి గురి చేస్తోంది.

ఓ భక్తురాలు భద్రాచలం రామాలయంలో సీతాదేవికి సమర్పించిన ఓ విలువైన పట్టుచీర మాయం కావడం తీవ్ర చర్చకు దారి తీసింది. ఆలయంలో ఏర్పాటు చేసిన సీసీటీవీ కెమెరాలకు కూడా చిక్కకుండానే గర్భగుడిలో నుంచి ఆ పట్టు చీర అదృశ్యం కావడం భద్రాద్రి దేవస్థాన సిబ్బంది నిర్లక్ష్యాన్ని ప్రత్యక్షంగా ఎత్తి చూపుతోంది. ఈ ఘటనపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిన ఈవో దామోదర్ రావు విచారణకు ఆదేశించారు. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అయితే గర్భగుడిలోని పట్టు వస్త్రాలు మాయం కావడం పట్ల భక్తులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

భద్రాద్రి సీతారామ లక్ష్మణులకు అలంకారం చేసేందుకు హైదరాబాద్‌కు చెందిన జ్యోతి అనే ఓ భక్తురాలు పట్టు పంచెలతో పాటు విలువైన పట్టు చీరను కూడా స్వామి వారికి ఇటీవల సమర్పించారు. ఆ దివ్య మూర్తులకు అలంకరణ చేసిన తర్వాత గర్భగుడిలో ఉన్న రామాలయం ఊయలలో పట్టుచీరను ఉంచారు. అయితే ఆ పట్టుచీర కొద్ది సేపటి తర్వాత అక్కడి నుంచి మాయం కావడం ఇప్పుడు తెగ సంచలనంగా మారింది.అప్పటివరకు అక్కడే ఉన్న పట్టు చీర, పట్టు పంచెలను అంత తొందరగా, చాకచాక్యంగా ఎవరు దొంగిలించారు అనేది ఇప్పుడు ఎవరికీ అంతు చిక్కడం లేదు. దేవస్థానంలో బాధ్యత మరిచిన ఉద్యోగులతో పాటు.. విధుల పట్ల నిర్లక్ష్యంగా ఉన్న సిబ్బందిపై ఈవో దామోదర్ రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. భక్తుల మనోభావాలు దెబ్బతీసేలా.. పట్టు చీర మాయం అయిన ఘటనపై విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుని.. ఇలాంటి ఘటనలు మళ్లీ పునరావృతం కాకుండా చూసుకుంటామని ఈవో హామీ ఇచ్చారు.చాలా దూర ప్రాంతాల నుంచి భక్తితో స్వామివారిని దర్శించుకునేందుకు, పట్టు వస్త్రాలు సమర్పించుకునేందుకు చాలా మంది వస్తారని.. అయితే భక్తితో తాము దేవుడికి సమర్పించిన పట్టు వస్త్రాలు ఇలా మాయం కావడం పట్ల భక్తులు తీవ్ర ఆవేదన చెందుతున్నారు. ఇలాంటి ఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవాలని భక్తులు.. దేవస్థాన అధికారులను డిమాండ్ చేస్తున్నారు.





**నాగార్జున సాగర్ భవిష్యత్ ప్రజాపాలన ప్రతినిధి ఫిబ్రవరి28**

బ్యాంక్ లో భద్రపరిచేందుకు వెళ్లి పోగొట్టుకున్న 9 తులాల బంగారు ఆభరణాల బ్యాగును నల్గొండ జిల్లా, విజయపురి టౌన్ పోలీసులు గంటల వ్యవధిలో కేసును చేదించి బాధితురాలికి అప్పగించారు. నల్గొండ జిల్లా నాగార్జున సాగర్ పైలాన్ కాలనీకి చెందిన కొమ్ము రాహేల్ అనే మహిళ స్థానిక ఎస్బిఐ బ్యాంకులో బంగారాన్ని బద్రపరిచేందుకు వెళ్ళింది. బ్యాంకులో మంచిళ్ళు తాగే క్రమంలో తన వద్ద తెచ్చుకున్న బంగార ఆభరణాల బ్యాగు కనిపించకుండాపోయింది.కంగారు పడ్డ బాధితురాలు విజయపురి టౌన్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు.వెంటనే స్పందించిన పోలీసులు చర్యలు చేపట్టారు. సీసీ కెమెరాలు ఆధారంగా బంగారు ఆభరణాల బ్యాగును ఎత్తుకెళ్లిన మహిళను గంటల వ్యవధిలోనే గుర్తించి..బంగారు ఆభరణాలు ఉన్న బ్యాగును స్వాధీనం చేసుకున్నారు. మిర్యాలగూడ డి.ఎస్.పి రాజశేఖర్ రాజ్ చేతులమీదుగా బాధితురాలికి నగలు అందజేశారు.ఆభరణాలు పట్టుకునేందుకు కృషి చేసిన విజయపురి టౌన్ ఇన్స్పెక్టర్ ఇన్స్పెక్టర్ శీను నాయక్, అతని సిబ్బందిని డి.ఎస్.పి యాంకర్ పార్ట్:బ్యాంక్ లో భద్రపరిచేందుకు వెళ్లి పోగొట్టుకున్న 9 తులాల బంగారు ఆభరణాల బ్యాగును నల్గొండ జిల్లా, విజయపురి టౌన్ పోలీసులు గంటల వ్యవధిలో కేసును చేదించి బాధితురాలికి అప్పగించారు. నల్గొండ జిల్లా నాగార్జున సాగర్ పైలాన్ కాలనీకి చెందిన కొమ్ము రాహేల్ అనే మహిళ స్థానిక ఎస్బిఐ బ్యాంకులో బంగారాన్ని బద్రపరిచేందుకు వెళ్ళింది. బ్యాంకులో మంచిళ్ళు తాగే క్రమంలో తన వద్ద తెచ్చుకున్న బంగార ఆభరణాల బ్యాగు కనిపించకుండాపోయింది.కంగారు పడ్డ బాధితురాలు విజయపురి టౌన్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు.వెంటనే స్పందించిన పోలీసులు చర్యలు చేపట్టారు. సీసీ కెమెరాలు ఆధారంగా బంగారు ఆభరణాల బ్యాగును ఎత్తుకెళ్లిన మహిళను గంటల వ్యవధిలోనే గుర్తించి..బంగారు ఆభరణాలు ఉన్న బ్యాగును స్వాధీనం చేసుకున్నారు. మిర్యాలగూడ డి.ఎస్.పి రాజశేఖర్ రాజ్ చేతులమీదుగా బాధితురాలికి నగలు అందజేశారు.ఆభరణాలు పట్టుకునేందుకు కృషి చేసిన విజయపురి టౌన్ ఇన్స్పెక్టర్ ఇన్స్పెక్టర్ శీను నాయక్, అతని సిబ్బందిని డి.ఎస్.పి అభినందించారు.అభినందించారు.

# రూ.8 కోట్ల విలువైన భూమికి రూ.90 లక్షలేనా! - చేర్యాల నిర్వాసితుల ఆవేదన

**సంగారెడ్డి జిల్లా :**కంది మండలం చేర్యాలలో 741 సర్వే నంబర్ భూములను 70 ఏళ్ల నుంచి రైతులు సాగు చేసుకుంటున్నారు. ఆ సర్వే నంబరులోని 121 ఎకరాలను పరిశ్రమల స్థాపన కోసం ప్రభుత్వం టీజీఐఐసీకి కేటాయించింది. ప్రభుత్వం ఇస్తామంటున్న పరిహారం సరిపోదని, బహిరంగ మార్కెట్ విలువకు అనుగుణంగా భూముల ధరను నిర్ణయించడంతో పాటు కుటుంబానికో ఉద్యోగం, ప్లాట్ కేటాయించాలని నిర్వాసితులు డిమాండ్ చేస్తున్నారు.తగిన పరిహారం చెల్లించండి : సంగారెడ్డి జిల్లా చేర్యాలలో 70 ఏళ్ల కిందట ఇందిరమ్మ ప్రభుత్వం సాగుచేసుకుని జీవించేందుకు ప్రభుత్వ భూమిని అసైన్డ్ చేసింది. అప్పటి నుంచి గ్రామంలోని దళితులు, గిరిజనులు, నిరుపేదలు వీటిని నమ్ముకుని జీవనం సాగిస్తున్నారు. బోర్లు పడిన చోట రైతులు రెండు పంటలు పండించుకుంటున్నారు. ఈ క్రమంలోనే పారిశ్రామీకరణ, పెరిగిన భూమి విలువ దృష్ట్యా ప్రభుత్వం భూములను టీజీఐఐసీకి కేటాయించింది. ఏళ్లుగా భూమినే నమ్ముకున్న తమను ఉన్నఫలంగా ఎంతో కొంత పరిహారం ఇచ్చి వెళ్లమనడం సరికాదని నిర్వాసితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బహిరంగ మార్కెట్‌లో రూ.8 కోట్ల నుంచి రూ.12 కోట్లు పలుకుతున్న భూములకు రూ.90 లక్షలు ఇచ్చి చేతులు దులుపేసుకోవాలని చూస్తున్నారని ఆరోపిస్తున్నారు. ఎకరాకు రూ.రెండున్నర కోట్లు చెల్లించాలని నిర్వాసిత రైతులు డిమాండ్ చేస్తున్నారు."70 ఏళ్లుగా ఈ భూమి మా సాగులో ఉంది. అది తప్పితే మాకు పాస్?బుక్?లు కూడా వేరేవి లేవు. ఇప్పుడు వాళ్లు (అధికారులు) వచ్చి ఎంతో కొంత ఇచ్చి భూములను తీసుకుంటామని చెబుతున్నారు. 741 సర్వేనంబర్?లో మా రైతులందరికీ 120 ఎకరాల భూమి ఉంది. ఒక్కో రైతుకు ఉద్యోగం, 250 ప్లాటు గజాలు, రూ.2 కోట్ల 50 లక్షలు ఇస్తామంటేనే భూములను ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నాం. ఇది మా డిమాండ్. లేకుంటే మేం ఇవ్వలేం. ఈ భూములు తీసుకోవడానికి సర్వేలో తక్కువగా చూపిస్తున్నారు. ఇది సరైన పద్ధతి కాదు. మేమంతా పేదవాళ్లం. మేం బతికేందుకు ఉన్న ఏకైక ఆధారం అది ఒక్కటే. మీరు చెప్పారు"- రైతులుభూ సర్వేలపై రైతుల అనుమానం : అధికారులు తక్కువగా చేసి చూపించారని ఆరోపిస్తున్నారు. పైగా తుది నోటిఫికేషన్ జారీ చేసి, రైతుల వారీగా జాబితా ప్రకటించినప్పటికీ ఇది అందుబాటులో లేదంటున్నారు. రైతులు అంగీకరిస్తేనే భూములు సేకరిస్తామని, నిబంధనలకు అనుగుణంగానే సర్వే చేపట్టామని కంది తహసీల్దార్ రవికూమార్ స్పష్టం చేశారు. ఏమైనా అభ్యంతరాలుంటే ఫిర్యాదు చేస్తే రైతుల సమక్షంలో మళ్లీ సర్వే చేస్తామని తెలిపారు. ఏళ్లుగా సాగుచేస్తున్న ఆధారంగా ధరను కేటాయించాలని రైతులు కోరుతున్నారు."741 సర్వే నంబర్?లో 121 ఎకరాల 16 గుంటలకు నోటిఫికేషన్ ఇవ్వడం జరిగింది. తర్వాత గ్రామసభ పెట్టి గ్రామస్థులతో ఈ విషయంపై చర్చించడం జరిగింది. వాళ్లు కూడా కొన్ని అభ్యంతరాలు వ్యక్తం చేశారు. ఇందులో భాగంగా ఎకరానికి రూ.2 కోట్ల వరకు, ప్రతి ఇంటికి ఉద్యోగం ఇవ్వమని చెప్పారు. దాన్ని కూడా పరిశీలించడం జరగుతుందని తెలిపాము. ఇంతవరకు మా వద్దకు ఎలాంటి అభ్యంతరాలు రాలేదు. దీనికి కూడా వారు అంగీకరించడం జరిగింది. ఏవైనా ఇబ్బందులు ఉంటే వాటిని పరిష్కరిస్తాం"- రవికుమార్, కంది తహసీల్దార్